
కథ

# కీలెరిగి 'కత్తె'

వారణాసి రామకృష్ణ

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రయాణీకులతో కిటకిటలాడిపోతోంది. రాంబాబు ట్రైన్‌దిగి సూట్‌కేసు పట్టుకుని నడక ప్రారంభించాడు. రాత్రంతా జర్నీ చెయ్యటం మూలాన తలనొప్పిగా ఉందతనికి. నడుస్తున్నవాడల్లా అతను తలెత్తిచూసేసరికి రైల్వేక్యాంటీను కనిపించింది. అప్రయత్నంగా లోనికెళ్లాడు.

అక్కడా జనం చాలామంది ఫలహారాల కోసం క్యూలో నిల్చుని పడిగాపులు కాస్తున్నారు. రాంబాబు చేతిలో ఉన్న తన బరువైన సూట్కేసుని తలుచుకుని ఒక్కక్షణం వెనుదిరిగి వెళ్లిపోదామనుకుని తిరిగీ కనీసం కప్పుడు కాఫీ కడుపులో పడందే తలనొప్పి తగ్గేలా లేదనుకుని క్యూలో నిల్చున్నాడు.



క్యూ ఎంతకీ కదలటం లేదు. చేతిలో ఉన్న సూట్కేసు క్షణక్షణానికి బరువెక్కుతున్నట్టు అనిపించింది. భరించలేక క్యూనుండి బైటకొచ్చి సూట్కేసుని కాస్త దూరంలో కనిపించేలా ఉంచి తిరిగి క్యూలో నిల్చున్నాడు.

కూపన్ తీసుకుని విజయవంతంగా క్యూలోంచి బైటపడి కాఫీ కౌంటర్ దగ్గరికెళ్లాడు. అక్కడ్నించి అంతదూరం నుంచి కూడా దృష్టిని సూట్కేసునుంచి మరల్చకుండానే కాఫీ కప్పు అందుకని, వరల్డ్ కప్పు సాధించినట్టుగా సంబరపడ్డాడు.

కాఫీ త్రాగుతూ వచ్చిపోతున్న ప్రయాణీకుల్ని చూస్తూ కాస్సేపు గడిపేడు. రాంబాబు తన చెల్లెలికి కాబోయే మామగారింటికి వెళ్లాలి. ఇంత పొద్దున్నే వాళ్లింటికి వెళ్లటం సభ్యతగా ఉండదు. ఇప్పుడు టైం ఎనిమిదికూడా అవలేదు. కనీసం తొమ్మిదిన్నర తర్వాతే బాగుంటుంది. అందుచేత టైమ్‌పాస్ కోసమని అక్కడే నిలబడి కాలక్షేపం చేశాడు. కాస్సేపు తర్వాత బోర్‌కొట్టి పేపర్ కొనుక్కుందామని క్యాంటిన్‌లోంచి బైటికి రాబోతూ చేతిలోకి సూట్కేసు తీసుకున్నాడు. ఆశ్చర్యంగా సూట్కేసు బరువుకోల్పోయిన ఫీలింగ్!

ఇదేమిటి? బరువుగా ఉండాల్సిన సూట్కేసు ఇంత తేలిగ్గా ఉందేంటీ?!! అసలీ సూట్కేసు నాదేనా ఇంకెవరిదైనా... పరీక్షగా చూశాడు. సందేహం లేదు. అచ్చు నా సూట్కేసులానే ఉన్న మరో సూట్కేసు. నా సూట్కేసుకి వొకమూల గీత....అదేది...లేదే! లేదు! అయిపోయింది! సర్వనాశనం అయింది! సూట్కేసు పోయింది! అందులో ఉన్న యాభైవేలు కాస్తా గోవిందా!

ఇదెలా జరిగింది? లేక మరో ప్రయాణీకుడెవర్రైనా పొరబాటుగా

తనదనుకుని ఈ సూట్కేసుని తీసుకుపోయాడా? అయినా తను చూస్తుండగానే... ఇప్పుడెవర్ని అడగాలి? ఎవర్నడిగినా ఏం ప్రయోజనం? ఒకవేళ ఆ ప్రయాణీకుడెవరైనా తప్పు తెలుసుకొని తిరిగివస్తాడేమో చూడాలి!

ఆలోచనల్లో ఉన్న రాంబాబు సూట్కేసు మూత సరిగ్గా లేక పోవటం గమనించి దాన్ని బల్లమీద పెట్టి మూత తెరిచి చూశాడు. ఆశ్చర్యం. దాన్నిండా రాళ్లు రవ్వలు! సందేహం లేదు. ఇదెవడో దొంగవనే! ఇందాక అనుకున్నట్టుగా మరో ప్రయాణీకుడెవడూ చేసింది కాదు!

తను మోసపోయాడు! నేర్పుగా వాడెవడో దొంగ తనని బుట్టలో వేశాడు! తను అమాయకంగా ఇంతసేపూ ఈ సూట్కేసు తనదేననే భ్రమలోపడి ఆనందంగా కాలక్షేపం చేశాడు. ఎంత చాతుర్యంతో కొట్టేశాడు. వెధవ! ఇంతకీ ఇప్పుడేం చెయ్యాలి? జేబులో పందరూపాయలు తప్ప మరేం లేవు!

రోజురోజుకి ప్రపంచంలో మోసం...దగా! పోనీ, ఈ దొంగతనం గురించి పోలీసు రిపోర్టు ఇస్తే, తన వెర్రిగానీ వొరిగేదేమీ ఉండదు! పైగా కేసు, పోలీసులతో వ్యవహారం అదో తడి! రాళ్లురవ్వలు ఉన్న సూట్కేసుతో ఫిర్యాదుకి వెళ్తే అందరూ తనని చూసి పగలబడి నవ్వుతారు! కిందపడ్డవాడ్ని చూసి ప్రపంచం పరిహసిస్తుందా! ఈ చట్టం పోలీసులు ఎవరూ తనకి న్యాయం చెయ్యరు.

రాంబాబు దృష్టి సరిగ్గా అప్పుడు క్యాంటిన్‌లోకి నడిచివస్తున్న ఒక పెద్దమనిషి మీద పడింది! సూటుబూటులో ఉన్న అతని చేతిలోనూ ఓ సూట్కేసు! అది ఇంచుమించు అతని సూట్‌కేస్‌ను పోలి ఉంది. ఆ వ్యక్తి సరాసరి రాంబాబుని సమీపించి "సార్!కాస్త ఈ సూట్కేసు చూస్తుంటారా? నేనెళ్లి టిఫెన్ కాఫీ తెచ్చుకుంటాను!" మంచి ఇంగ్లీషులో చాలా మర్యాదగా రిక్వెస్టు చేస్తూ అడిగాడు. "వో...ష్యూర్!" రాంబాబు అప్రయత్నంగా అన్నాడు. అతను సూట్కేసు రాంబాబు దగ్గర వదిలిపెట్టి క్యూలో నిలుచున్నాడు.

రాంబాబు మళ్లీ సూట్కేసుకేసి పరీక్షగా చూశాడు. ఆ పెద్దమనిషి ఆకారాన్నిబట్టి, తీరునిబట్టి సూట్కేసులో తప్పకుండా విలువైన వస్తువులు, డబ్బు ఉండే ఉంటాయి. రాంబాబు అతన్ని పరీక్షగా చూశాడు. ఏదో పెద్ద కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌లా ఉన్నాడు. క్యూలో నిలబడి పేపర్ చదువుతూ తన ధ్యాసలో తను ఉన్నాడు. ఇప్పుడు అతని సూట్కేసుని కానీ నేను కొట్టేసి పారిపోతే!! రాంబాబు మెదడులో మెరుపులా దూసుకొచ్చిందీ ఆలోచన! ఛీ ఛీ... వెధవ ఆలోచన! ఇంత బ్రతుకు బ్రతికి ఏం బ్రతుకు? క్షణ క్షణం డబ్బుకోసం చెల్లెలు పెళ్లికోసం పైసా పైసా కూడబెట్టి యాభైవేలు చేసి తీరా కట్నం క్రింద ఆ డబ్బుని చెల్లెలి కాబోయే మామగారికి సమర్పించుకునే టైంకి సూట్కేసు కాస్తా పోయింది! గుండెలోంచి దుఃఖం బాధ తన్నుకొచ్చింది. కోపం ఉద్రేకం వెల్లువెత్తింది!

తనకీ సమాజం మీద చట్టంమీద న్యాయవ్యవస్థమీద నమ్మకం లేదు! అందరూ స్వార్థపరులే. ఎవడికి వాడు ఎవడి ధోరణులే వాడు ఎదుటివాడ్ని దోచుకునే వాడే! తన అనుభవాలు, తను ఎదుర్కొన్న సంఘటనలు తననీ విధంగా మార్చాయి.

అవును! ఇప్పుడీ సూట్కేసు పట్టుకుపోయి నా అదృష్టాన్ని పరీక్షించుకోవాలి! జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి! ఒకవేళ ఇందులో ఏమీ దొరక్కపోతే కొత్తగా చెడేదేమీ లేదు! జరగాల్సిన నష్టం కాస్తా జరిగింది. తీరిగ్గా కుళ్లి కుళ్లి ఏడవటమే!

ఒక నిర్ణయానికొచ్చిన వాడిలా రాంబాబు పెద్దమనిషి సూట్కేసుని నేర్పుగా గోడకవతలికి జరిపేసి రాళ్లు రవ్వలు ఉన్న సూట్కేసుని ఆ స్థానంలో ఉంచాడు. క్యూలో ఉన్న అతను సరిగ్గా అదేటైంకి కౌంటర్ దగ్గర డబ్బులు చెల్లిస్తూ టీ కూపన్ తీసుకుంటున్నాడు. ఇదే అదనుగా రాంబాబు చల్లగా జారుకున్నాడు. ఎంతో సభ్యత సంస్కారం ఉన్న రాంబాబు ఇలాంటి వెధవపని ఎందుకు చేశాడు సమాజంలో విలువలు నశిస్తే రాంబాబులాంటి మనుషులు మరింత మంది తయారవుతారు! కాదంటారా?

000

కథ చదవడం పూర్తిచేసిన జానకిరామయ్యగారు కళ్లజోడుతీసి నావంక చురుగ్గా చూశారు.

"కథ బాగుందా సార్!"జానకిరామయ్యగారిని



## పొడుగుహీరో కావాలట!

పొడుగుకాళ్ల సుందరిగా పేరుపడ్డ శిల్పాశెట్టికి ఇటీవల ఓ తెలుగుచిత్రంలో అవకాశమొస్తే హైదరాబాదుకు వచ్చింది. ముందు ముంబయిలో నటించినా రకరకాల వదంతులు తట్టుకోలేక తెలుగుచిత్రాల్లోకి వచ్చింది. ఇక్కడ ప్రముఖనిర్మాణసంస్థలతో మాటలు కలిపి హీరోల దృష్టిలో పడాలని ప్రయత్నాలు చేసింది. అందం సంగతి పరవాలేదు కానీ అంత పొడుగున్న హీరోయిన్‌తో నటించేందుకు హీరోలెవరూ ముందుకు రాలేదట. కాస్త నిరాశపడుతున్న సమయంలో సల్మాన్‌ఖాన్‌తో నటించే అవకాశం వచ్చిందని హడావుడి పడుతూ ముంబయి ప్లేన్ ఎక్కేందుకు ఎయిర్‌పోర్టుకు వెళ్లిందట. అక్కడెవరో, అదేమిటీ, అప్పుడే తిరుగుముఖం పడుతున్నారు?-అని అడిగితే, హైటున్న హీరో సెటిలైనప్పుడు వస్తానంటూ టాటా చెప్పిందట. బాగుంది!

ఎన్.

అడిగాను.

జానకిరామయ్యగారు చెయ్యితిరిగిన రచయిత. తెలుగు సాహితీ ప్రపంచంలో ఆయనకున్న పేరు ప్రఖ్యాతులు అపారం!

కథ తాలూకు కాగితాల్ని విసుగ్గా మడిచి నా చేతి కందిస్తూ ఆయన "ఏమీ బాగాలేదండి!" అన్నారు.

నేను ఆశ్చర్యంగా చూసి "అదేంటి సార్?" అన్నాను.

"అసలు మీరే ఉద్దేశ్యంతో ఆ కథ రాశారో, ఆ కథలో మీరు చెప్పదలుచుకున్న పాయింటేమిటో చెప్పండి!" కాస్త తీవ్రంగా అన్నారు.

నేను నవ్వేస్తూ "ఏముంది సార్! ప్రస్తుత సమాజంలో ఎవడిపని వాడికి అయిపోవాలి! ఈ యాంత్రిక యుగంలో పక్కవాడిగురించి పట్టించుకోకూడదు! నీకు అన్యాయం జరిగితే ఆ అన్యాయాన్ని సరిదిద్దుకునేందుకుగానూ మరో అన్యాయం చెయ్యటానికి నువ్వు తయారుగా ఉండాలి! తప్పులేదు! మనం సుఖంగా ఉండడం ముఖ్యం. "చెప్పడం పూర్తికాకముందే ఆయన చాలా గట్టిగా "ఇక చాలు ఆపండి!" కేకపెట్టాడు.

ఆయన మొహం నిప్పులు చిమ్ముతోంది.

"మీకేమైనా బుద్ధిజ్ఞానం ఉందా అసలు? రచయిత అంటే ఎవరో తెలుసా నీకు? సమాజ గమనాన్ని నిర్దేశించేలా, ప్రభావితం చేసేలా రచనలు ఉండాలి కానీ పెడతోవలు పట్టేలా కాదు! మన రాతలు చదివి పదిమంది బ్రతుకులు పచ్చగా కావాలి కానీ విలువలు కోల్పోయి పతనం కాకూడదు! సమాజ శ్రేయస్సే రచయిత లక్ష్యం కావాలి!"

చెబుతున్న ఆయన్ని ఖండిస్తూ నేను

"ఇది కూడా సమాజ శ్రేయస్సే సార్! ప్రతి వ్యక్తి తన బాగు తాను చూసుకుంటే సమాజంలోని వ్యక్తులందరూ ఇలాగే ఆలోచిస్తే ఇక సమాజమెందుకు బాధలకి గురవుతుంది! నా కథ ప్రకారంగా డబ్బుకోసం ఓ దొంగ రాంబాబు సూట్కేసు దొంగిలించాడు. రాంబాబు తన చెల్లి పెళ్లికోసం పెద్దమనిషి సూట్కేసు పట్టుకుపోయాడు. ఆ పెద్దమనిషి తనకి జరిగిన నష్టాన్ని సరిదిద్దుకోటానికి అవినీతికి పాల్పడి మరింత డబ్బు సంపాయిస్తాడు. ఇలా ఎవడికి వాడు బాగుపడతాడు! పడాలికూడా! ఇదే నేను చెప్పే కొత్తరకం సిద్ధాంతం..." అంటూ కొత్త ప్రతిపాదనలు చేస్తూ నాదైన శైలితో గట్టిగా వాదిస్తుంటే ఆయన నిర్ఘాంతపోయారు.

ఆయనతో ఇలా వాదించటానికి కారణం ఉంది.



నా చెల్లెలు మాలతి జానకిరామయ్యగారి అబ్బాయి శ్రీనాథ్ ఇద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్లి గురించి మాట్లాడుదామని సంప్రదించగా జానకిరామయ్యగారు లక్షరూపాయలు కట్నం ఇస్తేగానీ తన కొడుక్కి చేసుకోనని ఖరాఖండిగా చెప్పారట. ఇది విన్నప్పుడు చాలా ఆశ్చర్యపోయాను.

నా అభిమానరచయిత జానకిరామయ్యగారు తన రచనల్లో చిత్రించే ఆదర్శాలు, ఉన్నత విలువలు చదివి, ప్రభావితుడైన నేను కట్నం ప్రసక్తి లేకుండా కులాంతర వివాహం చేసుకున్నాను. కానీ ఆయన తన కొడుక్కి కట్నం కోరటం నన్ను దిగ్భ్రాంతి పరిచింది.

వాదన ముగింపుకి ఇదేనన్న రీతిలో నేను "మనిషి తన సుఖం గురించి తన స్వార్థం గురించి ఆలోచించాలి!" గట్టిగా అన్నాను.

"కాదు! నీలాంటి కుహనా రచయితలంతా రాసే తప్పుడు రాతల వల్ల సమాజం చెడిపోతుంది!" తీవ్రంగా చెబుతున్న ఆయన్ని చూసి గట్టిగా నవ్వుతూ నేను "సరే! ఒప్పుకుంటాను! ఇప్పుడు చెప్పండి! మాలతిని కోడలుగా అంగీకరించలేకపోవటానికి మీరు చెప్పిన కారణం ఏమిటి? నా కొడుకు చదువుకోసం లక్షలు ఖర్చుచేశాను! ఆ డబ్బు తిరిగీ పొందటానికి కట్నం కావాలి అన్నారు. మరి అది కుసంస్కారంతో మీరు చేసే వ్యక్తి వాదన కాదా? కథలో రాంబాబు పాత్ర చెత్తని చీదరించుకున్నారే మరి నిజ జీవితంలో మీరు చేసింది ఏమిటి? మీ పాత్ర ఎలా ఉంది? ఎంత దరిద్రంగా మాట్లాడారో ఒక్క క్షణమైనా ఆలోచించారా?"

పిడుగుల్లాంటి ప్రశ్నలతో ఆయన కొయ్యబారిపోయారు. "మాలతి నా చెల్లెలు! ప్రేమించిన మనిషికోసం ఆమె ఎంత ఆవేదనపడుతోందో, ఉన్నత భావాలున్న మీ అబ్బాయి కట్నం మీరు అడిగేసరికి ఎంత బాధపడుతున్నాడో, మీకు తెలీదు! అటుమీకు నచ్చ చెప్పలేక ఇటు మాలతిని దూరం చేసుకోలేక ఎంత మానసిక ఘర్షణ పడుతున్నాడో మీరు గమనించారా?"

నా ప్రశ్నకి ఆయన సమాధానం ఇవ్వకుండా తలదించుకున్నారు.

"చెప్పండి సార్! నేనూ ఓ చిన్న రచయితనే! మీ మీదున్న గౌరవం కొద్దీ మీరు చేసే తప్పుని నేరుగా చెప్పేకంటే ఇలా నేర్పుగా చెబితే బాగుంటుందని ఆ కథ రాశాను సార్!"

అనగానే ఆయన "ఏమిటీ!" అన్నట్టు తలెత్తి చూశారు. ఆ మహా రచయిత మొహంలో నెత్తురు చుక్కలేదు.

విసురుగా కాగితాల్ని చించి పారేయ్యబోయాను. ఆయన నా చెయ్యి పట్టుకుని ఆపి. "మనం చెప్పే నీతులు రాతల్లోనే కాక కాస్త చేతల్లోనూ పాటించాలన్న నిజాన్ని నాకు చెప్పావు! కీలెరిగివాత పెట్టమన్నారు. కానీ నువ్వు కీలెరిగి 'కత' రాసి నాకు జ్ఞానోదయం కలిగించావు!"

చెబుతున్న ఆయన వంక నవ్వుతూ చూశాను. ఆయన చిరునవ్వుతో నా భుజం తట్టారు.

●

## సినీమాయను తెలుసుకున్నాట్ట!

ఇంకెవరో కాదు, హాస్యపాత్రల నుంచి హీరో అయిపోయిన అలీ. ఇంద్రజ, సంఘవి లాంటి హీరోయిన్లతో చేసి ఇటుపైన తన కెరీర్ పుంజుకుందని అనుకుంటున్న రోజుల్లో, చుట్టూ చేరినవారి మాటలమైకంలో పడిపోయిన అలీ, హాస్యపాత్రలు మానేశాడు. క్రమంగా ఆ పాత్రలన్నిటినీ అప్పుడప్పుడే పైకొస్తున్న కొత్తవారు కొట్టేయడంతో, 'హీరోయిజం' తగ్గిన అలీకి తగిన పాత్రలు లేకుండా పోయాయి. అందుక్కారణం హీరో కనుక నిర్మాతలకు బోలెడు షరతులు పెట్టటమే! ఇటు హీరో వేషాలూ, అటు హాస్యపాత్రలూ లేక పోటీలో వెనకబడిపోయి చివరికి టీవీలో సెటిలయ్యాడు అలీ. తన ఇమేజీ ఏమిటో తెలిసేసరికి బుల్లితెరే గతయ్యింది ఇక హీరో వేషాల కోసం తాపత్రయపడకుండా వచ్చిన వేషాలను ఒప్పుకుంటున్నాడట అలీ. ఇప్పుడర్థమైందట సినీమాయాప్రపంచంలోని వింతలు! పాపం!

ఎస్.